# అవసరం

## గురజాడ శోభా పేరిందేవి

*సౌమ్య అసహనంగా గదంతా తిరిగింది. పక్కగదిలో అన్నావదినెలు స్వర్గపుటంచుల్లో ఉన్నారు. వయసుడిగిన తల్లిదండ్రులు సైతం ఏకశయ్య మీద ఉన్నారు తమ గదిలో! ఒకరి కళ్ళల్లోకొకరు చూసుకుంటూ ...*

టక్కున మెలకువొచ్చింది సౌమ్యకి.

చుట్టూ చూసింది.

కారుచీకటిగా ఉంది ఆమె గదిలో.

మూసి ఉన్న కిటికీలు తెరిచింది.

వెన్నెల వెలుగు లోపలికొచ్చింది.

చల్లని పిల్లతెమ్మెరని తీసుకువచ్చింది.

కిటికీ రెక్కమీద తల ఆనించి బయటకి చూసింది.

టామీ అసహనంగా పచార్లు చేస్తోంది.

పాపం అది బందీ!

అది ఇంటికి వచ్చినప్పుడు ఆడదని ఎవ్వరికీ తెలీదు. అందుకే రానిచ్చారు.

బయట కుక్కల్తో తిరిగితే పాడైపోతుందని దాన్ని బయటకి పోనీకుండా చూసారు.

మంచి తిండి పెట్టారు. ముద్దుముద్దుగా చూసారు.

అది కూడా అందరితోపాటు హాయిహాయిగా జీవితాన్ని ఎంజాయ్ చేసింది.

కానీ దానికి వయసొచ్చింది.

ఓ మగకుక్క తోడు కావలసొచ్చింది.

అదిగో అక్కడే వచ్చింది సమస్య.

ఇంట్లో వాళ్ళు దాన్ని బయటికి పోనివ్వరు. వేరే కుక్కనైనా లోపలికి రానివ్వరు.

టామీ తిండి తగ్గించేసింది.

మురుకుపాలు చచ్చిపోయింది.

గేటు తీసుంటే చాలు పారిపోదామనే చూస్తోంది.

అది గమనించి హామేషా గేటు వేసే ఉంచుతున్నారు.

టామీని గొలుసుతో బంధించేస్తున్నారు.

ఇప్పుడు టామీ ఇంటికెవ్వరొచ్చినా మొరగడంలేదు. ఇంట్లో వాళ్ళని చూసి కనీసం తోకైనా ఊపడంలేదు.

'ప్చ్! టామీ మారిపోయింది' అనుకుంది సౌమ్య.

"టామీ!" పిల్చింది.

ముడుచుకుని పడుకున్న టామీ తలెత్తి ఓసారి సౌమ్య ముఖం కేసి చూసి మళ్ళీ తలవంచేసుకుంది.

సౌమ్య టామీనే చూస్తూ అనుకుంది 'తనూ అదీ ఒక్కటే' అని!

తననీ అంతా ఎంతో బాగా చూసుకునేవారు. పెళ్ళయ్యేదాకా ఓ కలలాగ గడిచిపోయింది తన జీవితం! కానీ కాపురం చేసిన కొన్నాళ్ళకే భర్త కాలం చేసాడు.

ఇంటికి వచ్చేసింది.

తను షాక్‌లోంచింకా కోలుకోకుండానే అన్నయ్య ఫ్రెండ్ ఒకతను తనని పెళ్ళి చేసుకుంటానన్నాడు.

అతనితో తను ఫ్రీగా మాట్లాడేది ఒకప్పుడు. ఇంట్లో వాళ్ళకిప్పుడదంతా ఇష్టం లేదు కాబోలు.

అందుకే అతన్ని ఇంటికి రానివ్వడంలేదు.

అతన్నే కాదు వయసులో ఉన్న మగపురుగుని కూడా గుమ్మం తొక్కనివ్వడంలేదు.

తను ఒంటరిదైపోయింది.

ఒంటరితనం నిజంగా ఎంత దారుణమో తనకి అనుభవపూర్వకంగా తెలిసింది.

మనిషి తన జీవితకాలంలో కొద్దో గొప్పో కష్టాలను ఎదుర్కొంటూనే ఉంటాడు.

కానీ ఆ కష్టాలను ఎదుర్కోడానికి ఓ చల్లని తోడు ఉంటే అంతగా బాధ కలగదు.

సౌమ్య అసహనంగా గదంతా తిరిగింది.

పక్కగదిలో అన్నావదినెలు స్వర్గపుటంచుల్లో ఉన్నారు.

వయసుడిగిన తల్లిదండ్రులు సైతం ఏకశయ్య మీద ఉన్నారు తమ గదిలో!

చీటికీ మాటికీ ఒకరి కళ్ళల్లోకొకరు చూసుకుంటూ మాట్లాడుకుంటారు ఇప్పటికీ వాళ్ళు.

కానీ... వాళ్ళకి తన అవస్థ అంతుపట్టదు.

కాదు అది వారి ఊహకే అందదు.

'నాకు తోడు కావాలి' అని మనసూ శరీరమూ కలిసికట్టుగా అన్నట్లుగా తోచింది సౌమ్యకి.

'టామీ! టామీ! నువ్వూ నేనూ ఒకటేనే' అనుకుంది సౌమ్య.

రాత్రి శరీరం స్పర్శని కోర్తుంది.

పగలు మనసు ప్రేమతో నిండిన మాటని కోర్తుంది.

రెండూ లేని తనో మోడు.

సౌమ్య దిండులో ముఖాన్ని దాచుకుంది.

కదిలి కదిలి ఏడ్చింది.

అలా ఏడుస్తూనే నిద్రలోకి జారుకుంది.

* * *

పండగొచ్చింది.

ఇంటి నిండా అన్నావదినా, అక్కాబావా, తమ్ముడూ మరదలూ, చెల్లెలూ మరిది వారి వారి పిల్లలతో నిండుగా ఉన్నారు.

వాళ్లంతా నవ్వుతున్నారు.

తుళ్ళుతూ తిరుగుతున్నారు.

రాత్రైంది.

అందరికీ గదులు కావాలి.

మునుపైతే తనకీ భర్తకీ గదిచ్చి వంటింట్లో పడుకునేవారు తల్లీతండ్రీ!

కానీ ఈసారి తల్లి చెప్పింది "నువ్వు వంటింట్లో పడుకో సౌమ్యా!" అని.

పదవుతూనే ఇంట్లోని అన్ని గదుల తలుపులూ మూసుకున్నాయి.

సౌమ్య మనసునిండా తీయని కోర్కెలు చెలరేగుతున్నాయి.



వంటింటి బయట ఉన్న కారిడర్‌లోకి వచ్చింది.

అన్ని గదుల్లోనూ ఏం జరుగుతూ ఉంటుందో ఊహలోకి రాగానే ఒళ్ళంతా వేడెక్కిపోయింది.

పున్నమి చంద్రుడు కిటికీలోంచి కాంక్షగా చూస్తున్నాడు.

ఒళ్ళంతా తడిమి తడిమి చూస్తున్నాడు.

కళ్ళల్లోకి (ఒళ్ళు వేడెక్కేలాగ) చూస్తున్నాడు.

అది భరించలేనట్లుగా కిటికీ వేయబోతూ టామీ వైపు చూసింది.

టామీ గొలుసు తెంచేసుకోవాలని తాపత్రయ పడ్తోంది.

'నీ తరంకాదే టామీ అది తెంచుకోవడం! నీకు బిగించినది ఇనప సంకెళ్ళు. వృధా ప్రయత్నం మానేసి నిద్రపో!' అంది తనూ అదే ప్రయత్నం చేస్తూ.

* * *

''ఏదైనా ఉద్యోగంలో చేరకపోయావా? నీకూ కాలక్షేపంగా ఉంటుంది'' అంది అక్కయ్య.

''కానీ... నన్ను ఇల్లు కదల నివ్వరక్కయ్యా!''

''పిచ్చెక్కిపోదే ఏ వ్యాపకమూ లేకపోతే...?''

''... ...''

''నేను నాన్నగార్తో మాట్లాడ్తానుండు''

ఆమె అక్కయ్య తన మాటని నిలబెట్టుకుంది.

మిగతా వాళ్ళంతా కూడా ఆమెనే సపోర్ట్ చేశారు.

ఫలితంగా సౌమ్య ఉద్యోగస్తురాలైంది.

మొదటిరోజు ఉద్యోగానికెళ్తూ టామీకేసి చూసింది.

"నువ్వు హాయిగా బయట కాలుపెడ్తున్నావు నేను గొలుసుతో బందీగా పడి ఉన్నాను" అంటున్నట్లుగా తోచింది.

"ప్చ్! అది జంతువు పాపం! ఎంతైనా మనిషి మనిషి మీద జాలిపడ్తాడు. సానుభూతి చూపుతాడు. దాని ఫలితమే ఈ తన ఉద్యోగం. కానీ అదే మనిషి విశ్వాసంతో చివరిదాకా తనకి ఎంతో చేసిపెట్టే కుక్కని మాత్రం తన దయాదాక్షిణ్యాలతో బ్రతికేలా చూస్తాడు.

అది తప్పదు. ఆలోచిస్తూనే ఆఫీసుకోసం బస్టాపు చేరింది.

* * *

సౌమ్యకి ఆఫీసు జీవితం అలవాటైంది.

కాలక్షేపంగా ఉంది.

తన కాళ్ళమీద తాను నిలబడడంతో ఆత్మవిశ్వాసమూ అలవడింది.

ఆ రోజు—

"సౌమ్యగారూ!"

తన పనిలో తానున్న సౌమ్య ఉలిక్కిపడి తలెత్తింది.

ఆమె కొలీగ్ కళ్యాణ్—

"ఒక్కసారి క్యాంటిన్‌కి వస్తారా?"

"ఇప్పుడా...?"

"అవును! లంచవర్లో అయితే అంతా వస్తారు. ప్రైవసీ ఉండదు. ఆఫీసు కట్టేసే వేళకి బాగా ఆలస్యమైపోతుంది. మీరప్పుడు లేటవుతుందని కంగారుపడ్తారు"

అతనివైపోసారి చూసి "సరే పదండి" అంది సౌమ్య.

కాఫీకి ఆర్డరిచ్చి కూర్చున్నాడు కళ్యాణ్.

తలవంచుకుని కూర్చుంది సౌమ్య.

కాఫీలొచ్చేదాకా అతనేమీ మాట్లాడలేదు.

ఏమైనా చెప్తాడేమోనని ఒకటిరెండుసార్లు తలెత్తింది. కానీ అడగలేకపోయింది సౌమ్య.

కాఫీ సిప్‌చేసి అన్నాడు "హమ్మయ్య ప్రాణం లేచి వచ్చింది" అని.

"... ..."

"సౌమ్యగారూ! ఆకలి కడుపుకి అన్నం కావాలి. పిడచకట్టుకుపోయిన నాలుకకి చన్నీళ్ళు కావాలి. పనిబాగా జరగాలంటే మధ్యమధ్య వేడివేడి టీనీరు అందాలి. దేనికదే! ప్రతీదీ అవసరమే. ఏ సమయానికా అవసరమన్నమాట అవునా?"

"అవును!" ఒప్పుకుంది సౌమ్య.

"అలాగే ఓ మనిషికి మరో మనిషి అవసరం ఎల్లవేళలా ఉంటుంది. ముఖ్యంగా స్త్రీకి పురుషుడి అవసరం ఉంది. పురుషుడికి స్త్రీ అవసరం ఉంది. శరీరానికి సెక్స్ అవసరం ఉంది. మనసుకి తనదైన మరో మనసు అవసరం ఉంది"

"... ..."

"మీరేం మాట్లాడరేం?"

"చెప్పండి. వింటున్నాను"

"నా భార్య పోయింది. పిల్లలూ లేరు. మా వాళ్ళంతా నన్ను పెళ్ళిచేసుకోమని గోల చేస్తున్నారు. మీ భర్తా పోయాడు. మీకూ పిల్లల్లేరు. అయినా మిమ్మల్ని పెళ్ళి చేసుకోమని ఎవ్వరూ అడగడంలేదు కదూ!"

"మీకెలా తెలుసు!"

"అది చెప్పవలసిన సంగతా? ఊహించెయ్యచ్చు. అంతేకదూ!"

"అవును" ఒప్పుకుంది సౌమ్య.

"నన్ను మా వాళ్ళు ఓ కన్నెపిల్లని చేసుకోమంటున్నారు. కానీ నాకది ఇష్టంలేదు. నాలాగ



## బొమ్మలు

"మా బావతో నాకు చిన్నప్పుడే ఓసారి బొమ్మలపెళ్ళి జరిగిందండి...." సంబరంగా అంది పార్వతి భర్తతో.

"అలాగా! మరి బొమ్మల శోభనం కూడా ఇంకా జరగలేదా?" కోపంగా అన్నాడు భర్త.

*

## వైపు

"ఏమిట్రా? వళ్లంతా ఆ కట్లు" అడిగాడు అనంత్.

"ఏముందీ. సుశీతో "నిన్ను పెళ్ళి చేసుకోవడానికి నా వైపు నుండి ఎలాంటి అభ్యంతరం లేదం"టే, నా వైపునుండి అన్నట్లుగా వినిపించిందట చెప్పాడు రేవంత్.

—అడబాల సూర్యనారాయణ (తుని)


గడిపిన స్త్రీతో జీవితం పంచుకుంటే ఓదార్పు, ఉత్సాహం ఎక్కువగా లభిస్తాయి అనిపించింది. అందుకే అందుకు మిమ్మల్ని ఎన్నుకున్నాను"

"... ..."

"మన కులాలు వేరు. కానీ అది మనం ఒక్కటి కాకుండా ఆపగలదని అనుకోను"

"... ..."

"ఆలోచించి చెప్పండి. తొందరేం లేదు" కుర్చీలోంచి లేస్తూ అన్నాడు కళ్యాణ్ .




## డిమాండ్

ఈమధ్య ఇప్పుడు హిందీలో మంచి డిమాండ్ వుండటంతో... మునుపటి తెలుగువన్నీ హిందీలోకి డబ్ చేయటంలో బిజీ అవుతున్నారు నిర్మాతలు. ఈ సినిమాలు ఒక్కో పరిధిలో ఒక్కో లక్ష చొప్పున లాభాలు తెచ్చిపెడ్తున్నాయి. ఇదో లాభసాటి వ్యాపారం అయితే... హెన్నా కేసెట్లు పాకిస్తాన్‌లో విపరీతంగా అమ్ముడుపోతున్నాయి. మార్కెట్లో ఇంతవరకు 7,000 కేసెట్లు అమ్ముడయ్యాయి. పాకిస్తాన్ లో ఇండియా సినిమాకి అంత డిమాండ్ వుందంటే... అంతా జెబా మహిమ!

నాగార్జున, చిరంజీవి సినిమా

—లక్ష్మీ





## విజిల్

ట్రాఫిక్ కానిస్టేబుల్ నియామకానికి అభ్యర్థిని ఇంటర్వ్యూలో "జంక్షన్‌లో నిలబడి కానిస్టేబుల్స్ విజిల్ ఎందుకు వేస్తారు?" అడిగారు ఐ.జి.

"అమ్మాయిల కోసం సార్!" టక్కున చెప్పాడు అభ్యర్థి.

"వెరీగుడ్ యుఆర్ సెలెక్టెడ్"

*

## సన్యాసి

భార్యతో కోపంగా అంటున్నాడు సుబ్బారావ్.

"నేను సన్యాసులలో కలిసిపోతే అప్పుడు తెలుస్తుందే! నీకు నేను లేని బాధ ఏమిటో!"

"ఊర్లో వాళ్లంతా సన్యాసులు కాదుగా!" సమాధానం చెప్పింది చింతామణి.

—వుల్లూరి మురళీధర్
(తుమ్మలపల్లి)

సౌమ్య ఆ మాటలు రాత్రి ఇంట్లో చెప్పింది.

"రెండో పెళ్ళా? అదీ ఇంకోకులంవాడితో నా మేము ఒప్పుకోము" అనేసారు తల్లీతండ్రీ!

"అయినా రెండో పెళ్ళి చేసుకున్నవాడు నిన్ను బాగా చూడడు" అంది తల్లి.

"ఎందుకమ్మా?"

"పురుషుడెప్పుడూ స్త్రీని పూర్తిగా తన స్వంతంగానే ఉండాలనెలాగైతే కోరుకుంటాడు అలాగే పూర్తి ఫ్రెష్‌గా ఉండాలనే అనుకుంటాడు" అంది తల్లి.

"అత్తయ్యగారు కరెక్ట్ చెప్తారు సౌమ్యా! పెళ్ళి చేసుకున్నానన్న తృప్తే తప్ప సుఖం ఉండదు" అంది వదిన.

"అంతేకాదు. వేరే కులంవాడిని చేసుకున్న నిన్ను మేమంతా వెలివేస్తాం. రేపు నీకేదైనా అయితే చేరదీసేవాళ్ళుండరు" అన్నాడు తండ్రి

"కనక వేడివేడి అన్నం తిని హాయిగా నిద్రపో. పెళ్ళే జీవితం కాదుగా! అది జీవితంలోని ఓ భాగం మాత్రమే" అంది అక్కయ్య.

సౌమ్య వెళ్ళి పడుకుంది.

ఎంతోసేపు ఆలోచించింది.

తన వాళ్ళంతా చెప్పింది రైట్‌గా తోచిందామెకి.

* * *

తెల్లార్తూనే ఇల్లంతా హడావిడిగా తోచి మెలుకువొచ్చింది.

బయకొచ్చింది.

ఏమైందనడిగింది.

కుక్క కట్లు తెంచుకుపోయిందని చెప్పారు వాళ్ళు.

"పీకమెయ్యి పెట్టేవాళ్ళం. తినే ప్రాప్తం లేకపోయింది" అంది తల్లి.

"కుక్కబుద్ధి కుక్కబుద్దే" అంది వదిన.

తండ్రీ అన్నా బూతులు తిట్టారు.

కాలకృత్యాలు తీర్చుకుంటూ అన్నీ వింది సౌమ్య.

ఇంట్లో ఇంకా దానికి తాము ఎన్నిసార్లు ఏ రకమైన తిండి పెట్టేంది. ఎంతెంతమంది డాక్టర్ల చుట్టూ తిప్పిందీ చెప్పుకుంటున్నారు.

సౌమ్య గబగబా అన్నం తిని బయటపడింది.

బస్టాప్‌లో నుంచుంది.

అందరూ టామీ కట్లు తెంచుకుని వెళ్ళిపోయిందని నిందవేస్తున్నారు కానీ దాని అవసరాన్ని ఒక్కళ్ళైనా గమనించడంలేదు.

దానికితోడు కావాలి.

కోరిక తీర్చే స్పర్శ కావాలి.

ఆ సమస్య తెలీనివాళ్ళకి అదెందుకు పారిపోయిందో కూడా తెలీదు.

అవును మరి! కడుపునిండిన వాడికి కాలే కడుపు గురించి ఏం తెలుస్తుంది?

ఆ రకమైన వాళ్ళకి తెలిసింది ఒక్కటే! ఈ రకంగా ఉపన్యసించడం!

టామీ తోడును వెతుక్కుంటూ వెళ్ళిపోయింది.

తను తోడుగా రమ్మంటున్న వ్యక్తి దగ్గరికెళ్ళాలంటేనే తటపటాయిస్తోంది.

ఎంత చిత్రం!

నోరులేని జంతువంటాం! మనిషి దగ్గర ఓ రొట్టె ముక్క కోసం పడి ఉంటాయనుకుంటాం!

కానీ ఆ నోరులేని జంతువులే ధైర్యంగా, ఆత్మవిశ్వాసంతో ఉంటాయి అని ఇలాంటప్పుడు మాత్రమే అనుకుంటాం!


వాటినుండి కూడా నేర్చుకునేదెంతో ఉందని తెలుసుకుంటాం అనుకుంది సౌమ్య.

బస్సెక్కింది సౌమ్య.

కళ్యాణ్‌తో జీవితాన్ని పంచుకోడం తనకి అభ్యంతరం లేదని తెలిపేందుకు.

ఆమె నిర్ణయాన్ని తథాస్తు అంటున్నట్లుగా హారన్ మ్రోగింది. బస్సు రయ్యిన దూసుకుపోయింది.

*






## దీవెన

ప్రేమ పగబడితే ఏమౌతుందో మాపించాడు రాజ్ కుమార్ సంతోష్! హీరోయిన్‌గా బుక్ చేసుకున్న మూడు సినిమాల్లోంచి ఒక్కసారిగా తొలేశాడు మీనాక్షిని. 'నేను కాదంటే మాత్రం?... మీనాక్షికి ఫీల్డ్‌లో మంచి ఫ్యూచరే వుంటుంది' అంటూ ముగించాడు.

తనలో షూట్ చేసిన 'దామిని'లోంచి తొలగించటం మీనాక్షికి పెద్ద దెబ్బే అయింది. అయితే ఆమెని ఆదుకుంటున్నట్టుగా 'ఆగ్ ఔర్ సుహాగ్'లో డబుల్ రోల్‌కి ఆఫర్ రావటంతో... మీనాక్షి ముఖం వికసించింది.

ప్రియుడి దీవెన ఫలించినట్టే! -శ్రీబా